RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 38 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1 గురువారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నేదునూరు గ్రామంలో ఐదో వార్డులో నీటి సమస్యను పరిష్కరించిన బిజెపి నాయకులు

- 5వ వార్డులో నిరు వచ్చాయని సంతోషం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు
- భగీరథ ప్రయత్నం కోసం అహర్నిశలు కృషి చేసిన కళ్యాణ్ కార్ వరుణ్ కుమార్,గ్రామస్తులు





కందుకూరు,ఏప్రిల్ 30(నగరనిజం) : రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో ఐదో వార్డులో నీటి సమస్యను పరిష్కరించిన బిజెపి నాయకులు నేదునూరు గ్రామంలో ఐదవ వార్డులో గత కొన్ని సంవత్సరాల నుంచి వార్డులో నీటి సమస్యపై ఇబ్బంది పడుతున్న మహిళల యొక్క విషయాన్ని గమనించి గ్రామ భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కళ్యాణ్ కార్ వరుణ్ కుమార్,కంచర్ల శ్రీశైలం లు కలిసి నీటి సమస్యపై కాలనీ వాసులతో చర్చించిన మహేష్ ముదిరాజ్,బత్తుల రాజు బత్తుల పర్వతాలు,బత్తుల సుధాకర్ వీరందరూ కలిసి బోరు వేయించారని, అదృష్టం కలిసి రెండు ఇంచుల నీళ్లు పడడం జరిగింది.గత నెల రోజుల నుంచి గ్రామ అధికారితో బోరు మోటారు ఏర్పాటు చేయమని అడగడం జరిగినా గ్రామ అధికారికి ఎన్నోసార్లు విన్నవించిన చొరవ చుపలేదన్నారు.గ్రామస్తులను చిన్నా చూపు చూడడమే కాకుండా ఎద్దేవా చేశారని వారు ఆరోపించారు.తాము,గ్రామస్తులందరము ఫిర్యాదు చేసిన పట్టించు తీసుకోలేదని.వెంటనే నీటి సమస్యను గుర్తించి భారతీయ జనతా పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు గంగుల కృష్ణారెడ్డి, గంగుల సునీత రెడ్డి దంపతులు బోరు మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన పెళ్లి రోజు సందర్భంగా బోరు మోటర్ ను ఓపెనింగ్ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి బోరు మోటర్ ను ప్రారంభించడం జరిగింది.గత తొమ్మిది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఖజానాను దోచుకున్న కెసిఆర్ గద్దెలు 2023 లో వచ్చిన ఎన్నికల నాటికి రాష్ట్రంలో మిగులు బడ్జెట్ లేకుండా పోయిందని వర్షాకారాలు సరిగలేక మిషన్ భగీరథ పనులు మధ్య మధ్యలో రిపేర్ రావడం వల్ల గ్రామాలలోకి మీరు సరిగా రావడం లేదని కొన్ని గ్రామాలలో రోడ్లు సరిగా లేక నల్లా నీటి వసతి లేక నీళ్ల కోసం మహిళలు చాలా కొట్లాడుకుంటున్న సంఘటనలుగా కనిపిస్తున్నాయని అందుకోసం ఈ గ్రామంలో ఉన్న యువత,పార్టీ నాయకులు,ప్రజలు అందరూ కలిసి బోరు వేసి బోరు మోటర్లు సైతం బిగించి ఈ గ్రామంలో ఉన్న ఏదో వార్డు ప్రజలకు నీటి సౌకర్యం ను కల్పించినందుకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణలో ప్రజా పాలన వ్యవస్థ నడవకపోవడం చాలా విడ్డూరంగా ఉందని నేటికీ స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందని ఆయన ప్రశ్నించారు. నెరవేరని హామీలను ఇచ్చి నేడు రాష్ట్ర బడ్జెట్ లేదని సాకు చూపడం సరికాదని ఆయన ఉద్యమ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరంగా అందజేయాలని ఆయన సూచించారు ఎన్నికల ముందు కేసీఆర్ డ్యూటీ చేసిన సంగతి రేవంత్ రెడ్డికి సైతం అన్ని పార్టీలకు సైతం తెలిసిందని కానీ లేనిపోని కల్లబొల్లి మాటలు చెప్పి నేడు బడ్జెట్ లేదని సాగును చూపెట్టడం సరికాదని ఆయన దుయ్యబట్టారు.గ్రామాలలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసిల పాలన కొనసాగితే గ్రామ సమస్యలపై పట్టు అవగాహన లభిస్తుందని ఆయన సూచించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు.లేనిపక్షంలో రానున్న కాలంలో గ్రామాలు నిర్వీర్యమైపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి,పల్లె కృష్ణ,భూమిరెడ్డి ఎగిడి సత్తయ్య,మల్లేష్,రాఘవేందర్,ఊటు మహేందర్,అదేవిధంగా భారతీయ జనతా పార్టీ గ్రామ నాయకులు సోమిరాజ్ వెంకటేష్, ఇంద్రకంటి రవీందర్ గౌడ,వెంకట్ రెడ్డి, నల్లబోలు నరసింహారెడ్డి,బాలరాజ్ యాదవ్, వెంకట్ రెడ్డి,షాట్ మైసయ్య,పడమటి శ్రీను రెడ్డి,పాండు ముదిరాజ్, వీరస్వామి,చంటి ,కిష్టన్న గారి రవి అదేవిధంగా కాలనీవాసులు బత్తుల రాములు,బద్దుల మల్లయ్య,వంగూరి సత్యనారి,వంగూరి యాదయ్య,,రాజు యాదవ్,బత్తుల రాజు యాదవ్,పర్వతాలు యాదవ్,సుధాకర్ యాదవ్,మహేందర్ యాదవ్,అన్వర్ బేగ్,బండ్ల సుధాకర్ యాదవ్,బర్ల మల్లేష్ యాదవ్,బద్దుల రమేష్ యాదవ్,బత్తుల సుధాకర్ యాదవ్,సల్మాన్ బేగ్,పోలేమోని స్వామ,కంచర్ల లక్ష్మయ్య,మర్ల నవీన్ యాదవ్,వంశీ రెడ్డి,రాజ వర్ధన్ రెడ్డి,ఎమ్ముల ప్రవీణ్ యాదవ్ మహిళలు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మెల్యే జీయంఆర్ ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబానికి పుస్తె మెట్టెలు పంపిణీ

- గత కొన్ని సంవత్సరాలుగా జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు
- తమ పెళ్లిరోజు కూడా పుస్తె మెట్టెలు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కోన రాజశేఖర్ దంపతులు




ఏప్రిల్ 30,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో కాంగ్రెస్ యువ నాయకుడు,జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్,చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన కోన రాజశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు.దీనిలో భాగంగా మంగళవారం రోజు నవ్య కోన రాజశేఖర్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అడవి అజిలాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట ఉషణమ్మ,బీమయ్య ల ఏకైక కూతురు శిరీష(అను) వివాహం సందర్భంగా పుస్తె మెట్టెలు అందజేసిన కోన రాజశేఖర్ దంపతులు.తన వివాహ దినోత్సవ లో కూడా సేవ కార్యక్రమాలు చేయడం హర్షించ తగ్గ విషయం అని అందరూ అభినందించారు.అదేవిధంగా నవ్య కోన రాజశేఖర్ కు వివాహ వార్షికోత్సవ తెల్పిన నాయకులు,కార్యకర్తలు అభిమానులు. గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక కార్యక్రమాలు చేస్తున్న కోన రాజశేఖర్ ను అభినందిస్తున్న ప్రజలు.

## ఖమ్మం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని నిజమైన పేద ప్రజల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించాలని ఖమ్మం ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి షేక్ మొహమ్మద్ రసూల్ ( రఫీ ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్



**ఖమ్మం: ఏప్రిల్ 30, ( నగర నిజం బ్యూరో ):కొన్ని మండలాలలో 130 చదరపు గజాలు రేకుల ఇల్లు ఉన్న వాళ్లకు మిగతా ఆస్తి లేకుండా ఉన్నప్పటికీ వారు కూలికి పోయి జీవన ఉపాధిని నడిపిస్తున్నారు ఇలాంటి వారికి ఇందిరమ్మ ఇల్లు రాకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులకు 2 , 3 ఎకరాలు ఉన్నప్పటికీ వారకీ అర్హత లేకున్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని ఆరోపించారు అర్హులకు న్యాయం జరగకుంటే నిరాహార దీక్షకు సిద్ధమని తెలిపారు.**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: ఏప్రిల్ 30, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం రూరల్ మండలం , కస్నా తండా కు తెల్లబోయిన.వెంకన్న మంగమ్మ దంపతుల కుమారుడు రత్న కుమాం హారిక వివాహ వేడుక కార్యక్రమం కాస్నా తండా లోనీ వారి స్వగృహం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్.పాప,ఖమ్మం రూరల్ మండల నాయకులు మారుతి.ఉపేందర్, రూప్ సింగ్,ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

- టియుడబ్ల్యుజె ఐజెయు నేతలతో మంత్రి పొంగులేటి



ఖమ్మం: ఏప్రిల్ 30, ( నగర నిజం బ్యూరో ):రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పట్టేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు.అక్రడేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకెళ్లారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ.వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా లిజర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ఏలూరు వేణుగోపాలరావు ,మేడి రమేశ్ కళ్యాణ్ గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

- మహాత్మా బసవేశ్వరుడికి విశిష్ట పూజలు





చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 30(నగరనిజం):తొలి సంఘసంస్కర్త,అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బసవ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చౌడాపూర్,మందిపాల్,మరికల్ గ్రామాల్లో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.బసవ జయంతి సందర్భంగా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో శివాలయాల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటాలకు విశిష్ట పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సమాజంలో కుల వ్యవస్థను,లింగ వివక్షతను,వర్ణ బేధాలను సమూలంగా నిర్మూలించి వ్యతిరేకించి,కాయకమే కైలాసమని, దేవుడు మనిషిలోనే ఉన్నాడని తెలిపిన మహానుభావుడు బసవేశ్వరుడని,ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.బసవ నియమాలను, బసవ పురాణాలను స్ఫూర్తి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం,డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి, సూపరిండెంట్ రమేష్,మండల వీరశైవ సమాజం పెద్దలు మఠం రాజశేఖర్,మఠం చంద్రశేఖర్, జి.రాజశేఖర్, ఎ.శివకుమార్,ఆనంద్,డా" శరభలింగం,కోకటం శివశంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ.అశోక్ కుమార్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మండల బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,పిఆర్టియు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రంగారెడ్డి,మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పరిగి అశోక్,వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు ఎస్.వీరేశం,శశిధర్,జి.అశోక్,చౌదరి శేఖర్,నాగలింగం,రాజలింగం,విజయ్, గౌరీ శంకర్,శరత్, వినయ్, చంద్రకాంత్, మణికంఠ,భరత్, శివానంద్, పలు సంఘాల నాయకులు గోపాల్ నాయక్ మాసయ్య,సలీం,రాజ నాయక్,పాండురంగయ్య,రాజశేఖర్, రాము, రమేష్, సంపత్, బాలు,దాసు, గోపాల్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దంపతులు.



మొయినాబాద్ ,30(నగర నిజం): వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల పీవీ కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులు కోడంగల్ నియోజకవర్గానికి చెందిన తూర్పు సరళఅచుత్ రెడ్డి కుమారుడు ఆదిత్యరెడ్డి వివాహం బాకారం గ్రామానికి చెందిన రమచంద్రశేఖర్ దంపుతల కుమార్తెతో వివాహం జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో పాటు అన్నదమ్ములు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రావడంతో ఆయనతో వేం నరేందర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసుధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్మెపల్లి అమర్నాథెడ్డి, తొమ్మిడి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందవచ్చు



మొయినాబాద్,30(నగర నిజం):ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని ఆలోచన చేయడం మానేసి స్వయం ఉపాధి వైపు యువత మొగ్గు చూపాలని ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందవచ్చునని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్రకాయల రమేష్ ముదిరాజ్ చిలుకూరు రెవెన్యూ పరిధిలో నూతనంగా లాండ్రీ(డ్రైక్లినింగ్) దుకాణాన్ని ఏర్పాటు చేయగా స్పీకర్ బుధవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో కృషి చేస్తోందని.. అందుకు ఉదాహారణ రాజీవ్ యువ వికాస్ పథకామని తెలిపారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని కాకుండా మనం స్వయం ఉపాధితో ముందుకు వెళ్తే ఆర్థికంగా బలోపేతమైతామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్, మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినకు వసతుల కల్పనలో రాస్త్ర ప్రభుత్వం విపలం

- ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా



హైదరాబాద్ ఏప్రిల్ 30 (నగరనిజం న్యూ స్)తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అనుమతులు పొంది శంకుస్థాపన జరిగి చర్లపల్లి రైల్వే టెర్మినలను 450 కోట్లతో నిర్మించి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా ప్రారంభించి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, ఆర్టీసీ కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకుండా , బస్సుల సంఖ్య పెంచకుండా, ఇతర డిపోల నుంచి బస్సులు నడపకుండా, స్టేషన్ కు దారి అని సైన్ బోర్డులు కూడా పెట్టకుండా, రైల్వే ప్రయాణికులకు పలు ఇబ్బందులు కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అనుమతులు పొంది శంకుస్థాపన జరిగి చర్లపల్లి రైల్వే టెర్మినలను 450 కోట్లతో నిర్మించి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా ప్రారంభించి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, ఆర్టీసీ కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకుండా , బస్సుల సంఖ్య పెంచకుండా, ఇతర డిపోల నుంచి బస్సులు నడపకుండా, స్టేషన్ కు దారి అని సైన్ బోర్డులు కూడా పెట్టకుండా, రైల్వే ప్రయాణికులకు పలు ఇబ్బందులు కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చర్లపల్లి లో జరిగింది . సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండే మండల సభ్యులు డివిజన్ అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు వివిధ మూర్చాల కార్యకర్తలు పాల్గొన్నారులో జరిగింది . సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండే మండల సభ్యులు డివిజన్ అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు వివిధ మూర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు

# బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలితమే నేడు కేంద్ర ప్రభుత్వం కుల గణన ప్రకటన

- ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ



హైదరాబాద్ ఏప్రిల్ 30 (నగర నిజం న్యూస్ ) జాతి జన గణనలో కులగనన చేర్చాలని, అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42% బీసీ బిల్లులను ఆమోదిస్తూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,01/04/2025 నుండి 22/04/2025 వరకు ఢిల్లీ కేంద్రంగా 22 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది జేఏసీ చైర్మన్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలితమే నేడు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపడతామని ప్రకటన విడుదల చేసిందని ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ పేర్కొన్నారు. దీని వెనుక కాంగ్రెస్ పార్ట్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీపోరాట ముందని పేర్కొన్నారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు నేతృత్వం వహించిన అన్నకు హిందూ బీసీ మహాసభ కార్యవర్గానికి, బీసీ ఆజాది ఫెడరేషన్, రాష్ట్ర అంబేద్కర్ ఆజాది సంఘం, రజక రిజర్వేషన్ పోరాట సమితికు వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు బత్తుల సిద్దేశ్వర పటేల్కి సంఘీభావం తెలిపి నందుకు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం జాతి గణనలో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఫలితాలలో కూచారం కేజీబీవీ 100% ఉత్తీర్ణత



**మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ ఫలితాలలో కేజీబీవీ 100% ఉత్తీర్ణత మనోహరబాద్ మండలం లో ముందుంది ..SSC షెడ్యూల్ పక్కాగా అమలుపరిచి ..నిరంతరం విద్యార్థుల ఉత్తీర్ణతకు కారకులైన కేజీవిబి స్పెషల్ అధికారిని గౌతమీ విద్యార్థును ,ఉపాధ్యాయులను ప్రశంసించారు.. శతశాతం ఉత్తీర్ణతలో భాగంగా బోడ కీర్తన 510/600 మార్కులు సాదించి ..తల్లిదండ్రులకు , కేజీవిబి యాజమాన్యము మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు వచ్చింది.**

# జనగణనలో కులగణన చేయాలని కేంద్ర నిర్ణయం అభినందనీయం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ విశ్వకర్మ



విజయవాడ ఏప్రిల్ 30 (నగర నిజం న్యూ స్)కేంద్ర క్యాబినెట్ సమావేశంలో మీరు తీసుకున్న జనగణనలో కులగణన చేయాలని నిర్ణయం తీసుకున్నందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాని నరేంద్ర మోడీ మరియు బిజెపి ప్రభుత్వానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ విశ్వకర్మ ఎన్డీఏ కూటమి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు మే 10 వ తారీకు వరకు జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమికి అభినందనలు తెలియజేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాబినెట్ నిర్ణయం పట్ల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్కి బీసీ పితామహుడు డాక్టర్ జ్యోతిరావు పూలే విగ్రహాలకి పాలాభిషేక కార్యక్రమాలు చేయాలని కర్రి వేణుమాధవ్ వ పిలుపు నిచ్చారు.

# దేవినేని ఇంట వివాహ వేడుకల్లో పాల్గొన్న బీసీ ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్



విజయవాడ ఏప్రిల్ 30 (నగరనిజంన్యూస్) ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారి కుమారుడు చిరంజీవి దేవినేని నిహార్ వివాహం చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి శ్రీ సాయి నర్మదా తో జరిగిన సందర్భంగా కంకిపాడు కళ్యాణ వేదిక వద్ద నూతన వధూవరులను ఆశీర్వదించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్

# ఆర్ ఎస్ ఎస్ బీజేపీలు- రాహుల్ గాంధీ కుటుంబానికి బద్ధశత్రువులే..

- కాళేశ్వరం ప్రాజెక్టు లో షార్ట్ కట్ ఇంజనీర్ లు నువ్వు.. మీ మామే కదా..?
- దొంగలు మీరే..పోలీసులు మీరే నా..?
- బీజేపీ తో రాజకీయంగా చాటు మాటు గా సంసారం చేసింది కేసీఆర్ కుటుంబమే కదా..?
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిప్పులు




హైదరాబాద్ ఏప్రిల్ 30 (నగరనిజం న్యూ స్)స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఆర్ ఎస్ ఎస్ బీజేపీ పుట్టిన తర్వాత బీజేపీ..ఆనాటి నుండి.. ఈనాటి వరకు రాహుల్ గాంధీ కుటుంబానికి బద్ధశత్రువులే నని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.గాంధీ భావన లో రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ తో కలిసి మెడియా సమావేశ లో మాట్లాడారు.. ఈ మాత్రం పరిజ్ఞానం కూడా లేదా హరీష్ నీకు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఆర్ ఎస్ ఎస్ బీజేపీ పుట్టిన తర్వాత బీజేపీ..ఆనాటి నుండి.. ఈనాటి వరకు రాహుల్ గాంధీ కుటుంబానికి బద్ధశత్రువులే రేవంత్..మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి లు సొంత కవిత్వం చెప్పడం లేదు ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ నే చెప్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో షార్ట్ కట్ ఇంజనీర్ లు నువ్వు.. మీ మామే కదా..?దొంగలు మీరే..పోలీసులు మీరే నా..? బీజేపీ తో రాజకీయంగా చాటు మాటు గా సంసారం చేసింది కేసీఆర్ కుటుంబమే కదా..? అన్ అన్నారు.అందుకే గజ్వేల్ సభలో మోడీ ప్రేమ ఉంటే చాలు అన్నది కేసీఆరే కదా..?కేసీఆర్.., హరీష్ రావు లు.. ఇద్దరూ తోపులే కదా.. మెదక్ పార్లమెంట్ లో బీజేపీ ఎలా గెలిచిందితెలంగాణా ఇచ్చే సమయంలో స్పీకర్ గా ఉన్న మీరా కుమార్ కి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేయకుండా...బీజేపీ కి ఓటేసిన మీరా విలువల గురించి మాట్లాడేదిరాహుల్ గాంధీ నే కాదు.. కరెన్సీ మీద గాంధీ బొమ్మ ఎప్పుడు తీయాలా..? అని కుట్ర జరుగుతుందితుమ్మిడి హెట్టీ నుండి గ్రావిటీతో నీళ్లు వచ్చేది వదిలేసి.. లిఫ్ట్ లను పెట్టింది మీరు మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లపై బురద జల్లే ప్రయత్నం చేస్తారా..?తెలంగాణ లో బి ఆర్ ఎస్ అధికారంలోకి రాకున్నా ఫరవాలేదు.. కానీ కాంగ్రెస్ రావద్దని..బీజేపీ నీ ఎత్తేపనిలో ఉన్నారు కేసీఆర్రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ హనుమంతరావు సూచనలు తుంగలో తొక్కింది కేసీఆర్ కాదా..?నకిలీ ప్లానింగ్.. తో తెలంగాణ ప్రజల సొమ్ము వృదా చేసింది మీరే కదా..?మీ తప్పులు ప్రశ్నిస్తే.. సీఎం రేవంత్..ఉత్తం పై నిందలా..?పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ నేతలు అంతా బిజెపికి మద్దతిచ్చారుపోలింగ్ బూతులో టిఆర్ఎస్ ఏజెంట్లు కూడా లేనిది నిజమే కదా..? అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 2025, ఫిబ్రవరి 10న తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇసుక విషయంలో చోటు చేసుకుంటున్న అక్రమాలను నిరోధించడానికి అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని సీఎం గారు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 2025, ఫిబ్రవరి నుంచి అత్యాధునిక సాంకేతికతను నియోగిస్తున్నాం. ఈ క్రమంలో ఇసుక రీచుల నుంచి స్టాక్‌యార్డుకు చేరుకునే వాహనాలకు %+ూ% పరికరాలు, ఇసుక రీచుల వద్ద కెమెరాలను అమర్చడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణా, అక్రమ ఇసుక తవ్వకాలతోపాటు వేబిల్స్ లేని వాహనాలను నియంత్రించే ఉద్దేశంతో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ సాండ్ బజార్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మార్చి 17న అబ్దుల్లాపుర్‌మెట్ లో, మార్చి 18న బోరంపెట్ లో, మార్చి 19న వట్టినాగులపల్లిలో, ఏప్రిల్ 16న ఆదిబట్లలో సాండ్ బజార్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కొన్ని రవాణా సంస్థలు, మరికొన్ని పత్రికలు ప్రభుత్వం నిర్ణయించిన సన్న ఇసుక ధర రూ.1800, దొడ్డు ఇసుక ధర రూ.1600 చాలా ఎక్కువ అని తప్పుడు ప్రచారం చేశాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఫలితంగా బహిరంగ మార్కెట్లో ఒక వారంలోనే సన్న ఇసుక ధర రూ.1900 1800, దొడ్డు ఇసుక ధర రూ.1700 %-% 1600 వరకు దిగి వచ్చింది.్నగతంలో బహిరంగ మార్కెట్లో టన్ను ఇసుక ధర రూ.2400-2200 మధ్య ఉండేది. కానీ సామాన్య ప్రజలకు కూడా ఇసుక ధర అందుబాటులో ఉండాలనే ముఖ్యమంత్రి గారి సంకల్పానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడంతో ఇప్పుడు ఇసుక ధర రూ.1700-1600కు దిగొచ్చింది.్నముఖ్యమంత్రి గారు సాండ్ బజార్స్, స్టాక్‌యార్డ్స్ నుంచి ప్రజలకు ఇంటి వద్దకే ఇసుకను చేర్చే ఒక వ్యవస్థను కూడా రూపొందించాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అనే ఆన్‌లైన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఇసుకను హోమ్ డెలివరీ చేయడం జరుగుతుంది.్న ఈవిధానంలో వినియోగదారుడు తాను ఎంపిక చేసిన ఇసుక రీచు నుంచి ఇసుక ధర రూ.400తోపాటు ప్రతి టన్ను, ప్రతి కిలోమీటరుకు నిర్ణయించిన మేరకు రవాణా ఛార్జీలు చెల్లించాలి. ఇందుకోసం 1600 వాహనాలను సిద్ధం ఉంటాయి. 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే ప్రతి కిలోమీటర్ కు రూ.3.75 చొప్పున, 200 కిమీ కంటే తక్కువ దూరం ఉంటే ప్రతి కిలోమీటర్ కు రూ.4.25 చొప్పున ఛార్జీలు వసూలు చేస్తారని తెలిపారు.

# కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం

- ప్రధాని నరేంద్ర మోదకి ధన్యవాదాలు తెలిపిన బిసి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు పుష్ప లతా



హైదరాబాద్ ఏప్రిల్ 30 (నగర నిజం న్యూస్ ) దేశవ్యాప్త జనాభా లెక్కలతోపాటే కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల బిసి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు ఏ . పుష్ప లతా హర్షం వ్యక్తం చేశారు. జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇది బీసీల పోరాటం ఫలితమ పేర్కొన్నారు.ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదకి పుష్ప లతా ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం, ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడం తో కేంద్రం దిగి వచ్చిందని,తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరిగిందన్నారు.సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని, తెలంగాణలో 42% రెజర్వేషన్ అమలు చేయాలని అలాగే మాహిళా బిల్లులో బిసి మహిళలక 50 శాతం రెజర్వేషన్ కల్పించాలని,కేంద్ర లో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వపు శాఖ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పుదిచ్చేరి రాష్టాన్ని పర్యావరణ పరిరక్షణ ప్రదేశంగా తీర్చిదిద్దుతాం

- ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి



పుదుచ్చేరి ఏప్రిల్ 30 (నగరనిజంన్యూస్): పుదుచ్చేరి ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు రంగస్వామి పుదుచ్చేరిలో స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రోజులలో ఇటువంటి సమస్యను చూడడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన ఆశ్చర్యను వ్యక్తపరిచారు ఈ భూమి మీద జీవజాతిని వృక్షజాతిని మానవజాతిని జంతు జాతిని జీవవైవిద్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ ఏకమవుదాం రండి అన్న ఏకైక నినాదంతో పని చేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు ఇటువంటి సమస్యతో కలిసి మా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పుదిచ్చేరి కేంద్ర పాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాల విద్యార్థి ప్రపంచ పర్యావరణ సంస్థ చెబుతున్న సూత్రాలను తప్పకుండా పాటించడానికి మీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రతి విద్యార్థి కనీసం తన పాఠశాల విద్య కాలంలో కనీసం 10 మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్ని వేదికల మీద పర్యావరణానికి అనుకూలమైన విద్యార్థులను తయారు చేయాలని అందుకు పుదుచ్చేరి ప్రభుత్వం సంపూర్ణ సహయ సహకారాలు అందించాలని పుదుచ్చేరి భారతదేశంలోనే ప్రపంచంలోనే ఎంతో సుందరమైన ప్రదేశం ప్రతి సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు ప్రతి పర్యాటకుడు పర్యాటకురాలు కనీసం ఒక మొక్కను నాటి అందమైన మన పుదిచ్చేరిని నిర్మించాలని అందుకోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా ప్రతి ఒక్కరు ప్రపంచ పర్యావరణ సంస్థ కలిసినడవాలని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ రంగస్వామి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలో రాష్ట్రంలో ప్రపంచంలో ఏ సమస్త చేయలేనని కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు టాక్స్ ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిర్వహిస్తూ ప్లాస్టిక్ వ్యతిరేకంగా దాదాపుగా రెండు నుంచి ఐదు లక్షల క్లాస్ బ్యాగులను పంచిపెట్టి ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరు తమ విద్యార్థి దశలో తమ పుట్టినరోజు తమ వివాహ దినోత్సవ వేడుకలలో తమ పూర్వికులు చనిపోయిన వర్ధంతి దినోత్సవాల్లో మొక్కలని బహుమతులుగా సమర్పించాలని అందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రతి ఒక్కరు ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొని ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు దేశం కోసం భవిష్యత్తు తరాల కోసం భూగోళం సంరక్షణ కోసం జరుగుతున్నాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్ మరియు సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొని సందర్భంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# గుదిబండలు కాదు - గుమ్మాలకు తోరణాలు

- దాతారుపల్లిలో టాస్కా ఫ్లెక్సీ ల ఆవిష్కరణ
- వయోవృద్ధులలో టాస్కాపై అవగాహన
- ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి ప్రచారము



యాదగిరిగుట్ట ఏప్రిల్ 30 (నగరనిజం న్యూస్ ): కుటుంబ పోషణ కోసం జీవితాంతం కష్టపడే తల్లి దండ్రులను గుదిబండలుగా కాకుండా మన ఇంటి గుమ్మానికి కట్టిన మామిడి తోరణాలుగా పిల్లలు భావించి వృద్ధుల ఆలనాపాలనా చూడాలని యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) అధ్యక్ష కార్యదర్శులు ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని దాతారుపల్లిలో అక్కడి వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ లను అతికించారు. ఈ సందర్భంగా టాస్కా ఆశయాలను వారు విశదీకరించారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలను వివరించారు. సంఘటితంగా వుంటే సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని అన్నారు.దాతరుపల్లి వయోవృద్ధులు మొగుళ్ళ లక్ష్మారెడ్డి, బత్తిని బాలరాజు, కాల్నె మల్లయ్య, కొమద్రాజు నర్సయ్య, సుదగాని పెద్దులు, దొమ్మట ఐలయ్య, పాల నర్సయ్యతో పాటు టాస్కా జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, దూషెట్టి రామచందర్ గౌడ్, వెలిశాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు. త్వరలో తిరిగి దత్తారుపల్లి కి జిల్లా టాస్కా నాయకులతో కలిసి వచ్చి గ్రామ టాస్కా కమిటీని వేస్తామని అధ్యక్ష కార్యదర్శులు ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి వారికి తెలిపారు.

# మే 12న అన్నమయ్య కళాక్షేత్రంలో హరినామ సంకీర్తన



అన్నవరం ఏప్రిల్ 30 (నగరనిజం న్యూస్ ) మే 12న అన్నమయ్య జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్రంలోని గోపాల్ బాబా ఆశ్రమంలో 10 నుంచి 12 గంటల వరకు వెంకటేశ్వర స్వామి నామస్వరన చేయాలని రాష్ట్ర జిల్లా స్థాయి సమన్వయకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామీజీ తెలిపారు..ఈ సందర్భంగా తిరుపతి అనుబంధ క్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి భక్తుల విన్నవించారు.తిరుమల కొండపై కూల్చివేసిన అన్నమాచార్యుల విగ్రహం హనుమంతుని విగ్రహం అన్నమయ్య విగ్రహం తిరిగి పనులు నిర్మించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి ఇవి నెరవేర్చాలని అన్నమయ్య జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి నామ స్మరణ చేయడం జరుగుతుందని తెలిపారు.

# వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి



మెదక్ బ్యూరో/ నగర నిజం: చేగుంట మండలం కర్నల్పల్లి (చిన్న శివనూరు )గ్రామంలోని పీపీసీ కేంద్రాన్ని ఆర్ డి ఓ జయ చంద్ర రెడ్డి పరిశీలించడం జరిగింది, సందర్భంగా కేంద్రం లోనీ రిజిస్టర్ లను,పంట సేకరణ విధానం, నాణ్యత పరీక్షలు మరియు చెల్లింపు ప్రక్రియ గురించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న సిబ్బందితో మాట్లాడిన అనంతరం , సేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. అదేవిధంగా, కేంద్రంలో రైతులకు, హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. లారీల కొరత ఉన్నందున, రైతులు ట్రాక్టర్ లతో రవాణా చేయుటకు ముందుకు వొస్తే, అద్దె చెల్లిస్తామని తెలిపారు . ఇట్టి పర్యవేక్షణలో రైతులు ,చేగుంట మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కరెంటు కట్ చేయడంలో ఉన్న ఉత్సాహం తిరిగి కనెక్షన్ ఇవ్వడంలో లేదు

- బిల్లు వసూల్ కు రానందునే కట్టలేదన్న బాధితులు
- రెండు నెలలకే కరెంటు కట్ చేస్తారా....?
- బిల్ కట్టినాక కరెంట్ కనెక్షన్ ఇవ్వమంటే నా ఇష్టం వచ్చినప్పుడు ఇస్తానని దురుసు సమాధానం చెప్పిన లైన్మెన్
- ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న విద్యుత్ అధికారులు
- జిల్లా కేంద్రంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం విడ్డూరం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 నగర నిజం : కరెంటు బిల్లు కట్టలేదని రెండు నెలలకి ఓ ఇంటికి కరెంటు కనెక్షన్ కట్ చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని గంగారంలో రెండు నెలలుగా బిల్లు కట్టలేదని కరెంటు కట్ చేసి పోవడం జరిగిందని బాధితులు ఆరోపించారు. ప్రతి నెల అధికారులు వచ్చి ఇంటి దగ్గరే బిల్లు కలెక్ట్ చేసుకుని పోయేవారని గత రెండు నెలలుగా ఏ అధికారి రాకపోవడంతో బిల్లు కట్టలేకపోయామని బాధితులు పేర్కొన్నారు. ఇదే అదనుగా తీసుకొని గంగారం లైన్మెన్ సాయిలు విద్యుత్ కనెక్షన్ తొలగించి ఆ ఇంటి నీ వేసవికాలంలో నాన్న ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని పలువురు కాలనీవాసులు ఆరోపించారు. బాధితులు కరెంట్ బిల్లు పే చేస్తానని తెలిపిన వినకుండా లైన్మెన్ అత్యుత్సాహం ప్రదర్శించి కరెంటు కనెక్షన్ తొలగించడం జరిగిందన్నారు. బుధవారం సుమారు మధ్యాహ్నకాల సమయంలో కరెంట్ బిల్లు చెల్లించి లైన్మెన్ కు ఫోన్ చేస్తే నా ఇష్టం ఉన్నప్పుడు వచ్చి కలెక్షన్ ఇస్తానని మాట్లాడటం జరిగిందని ఆరోపించారు. ప్రతి నెల బిల్లు చెల్లించే కుటుంబాన్ని అధికారులు రాకపోవడంతో సమస్య తలెత్తిన గాని లైన్మెన్ ఆ కుటుంబాన్ని బుధవారం రోజంతా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని పేర్కొన్నారు. వేసవికాలంలో నాన్న ఇబ్బందులతో కుటుంబాలు గడుపుతూ ఉన్నాగాని కరెంటు లైన్ మెన్ మానవతా దృక్పదముతో స్పందించకుండా తన ఇష్టానుసారంగా విధులు నిర్వహించడం ద్వారా కొన్ని కుటుంబాలు ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని పలువురు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో ఈ విధంగా సమస్యలు చోటు చేసుకోవడం విడ్డూరకరమన్నారు. సామాన్యులపై లైన్మెన్ ఇష్టానుసారంగా ప్రవర్తించడం అనేక రకాల ఇబ్బందులకు గురిచేయడం వేసవికాలంలో ఆ కుటుంబాలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు. వేసవి సమయంలో కరెంటు ఉంటేనే ఇంట్లో ఉండటానికి ఇబ్బందికరంగా ఉంటే కరెంటు కట్ చేస్తే ఇక్కడ తల దాచుకోవాలో అర్థం కావడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెగ్యులర్గా కరెంటు బిల్లు చెల్లించే వారి పక్షాన ఒకసారి ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే బావుంటదేమో అని కోరారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతము కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడని మాజీ మంత్రి సిద్దిపేట నియోజకవర్గ శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు





మెదక్ బ్యూరో/ నగర నిజం : సిద్దిపేట జిల్లా బుధవారం పొన్నాల వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురువు బసవేశ్వర 892 వ జయంతి వేడుకలలో డిఆర్ఓ, వీరశైవ, లింగాయత్ సంఘాలతో కలిసి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన గావించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆయన కాలంలోనే కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమ సమాజం కోరకు సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వర జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వీరశైవ లింగాయత్ సమాజాన్ని స్థాపించిన మహత్మ బసవేశ్వరుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ నాగరాజమ్మ, లింగాయత్ సంఘాల జిల్లా అధ్యక్షులు, పట్టణ గౌరవాధ్యక్షులు, పట్టణాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్



చౌటుప్పల్ ఏప్రిల్ 30 (నగర నిజం) : కేంద్ర ప్రభుత్వం జన గనన తో పాటు కులగణన కూడా చేయడం హర్షించదగ్గ విషయం అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ అన్నారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ పలించిన బీసీల పోరాటం ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీను ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని పెద్ద ఎత్తున ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం జరిగింది. దీని తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవలే కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసింది. అలాగే బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరగడంతో కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో జనగణలో కులగనన చేస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42%, బీహార్ లో 65% రిజర్వేషన్లకు కేంద్రం ఆమొందించాలి. దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదు అని అన్నారు.

# కుల గణనపై కేంద్ర తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం: ఏప్రిల్ 30, ( నగర నిజం ప్రతినిధి):దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అభిప్రాయపడ్డారు.. రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు.. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తోలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది అని గుర్తు చేశారు.. సాధారణ జన గణనతో పాటు కుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణయం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో రాయికల్ మండలం టాప్ ర్యాంకర్లుగా స్థానం దక్కించుకున్న పిడుగు కీర్తన, గాజంగి హరిణ శ్రీ

రాయికల్(టౌన్ )ఏప్రిల్ 30( నగరనిజం ): బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాయికల్ మండల కేంద్రానికి చెందిన ప్రగతి హై స్కూల్ విద్యార్థిని పిడుగు కీర్తన 577 మార్కులతో రాయికల్ మండల్ టాప్ ర్యాంక్ మొదటి స్థానంలో నిలిచింది. మండల కేంద్రానికి చెందిన వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థిని గాజంగి హరిణ శ్రీ 576 మార్కులతో రాయికల్ మండల టాబ్ ర్యాంక్ రెండో స్థానంలో నిలిచింది.

# విశ్రా విద్యాసంస్థల విజయం

## తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో బాలాపూర్ చౌరస్తా లో ఉన్న విశ్ర విద్యా సంస్థల విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు.




బడంగ్పేట్ ఏప్రిల్ 30 (నగర నిజం)43 మంది విద్యార్థులలో 600 మార్కులకు గాను 550 పైన మార్కులను 5 గురు విద్యార్థులు, 500 పైన మార్కులను 20 మంది విద్యార్థులు సాధించారు. 43 కి 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణతో 100% ఉత్తీర్ణత సాధించామని విశ్రా విద్యాసంస్థల డైరెక్టర్ దోర్భల హరిహరనాథ శర్మ తెలిపారుజి. సిద్ధార్థ్ సింహ ఆర్య-600ల మార్కులకు గాను 581, బి. జీవన్ బాలాజీ-577, ఓ. మనోహర్-562, ఎ. మయాంక్- 562, కే దీక్షిత -552, ఏ అక్షిత రెడ్డి-549, జి భాను -548, ఎన్ సచిన్-547, రోహన్ చవాన్-545 మరికొంత మంది ఉత్తమ మార్కులను సాధించారని తెలిపారు. సబ్జెక్ట్స్ వారీగా 'ఏ1' గ్రేడ్స్ వారిగా తెలుగు-15, హిందీ-11, ఇంగ్లీష్-14, మాథ్స్-18, సైన్స్-5, సోషల్-10. వందకు వందశాతం మార్కులను సాధించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. గడచిన 3 సంవత్సరాలలో 2 సార్లు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఘనత విశ్రా పాఠశాల విద్యార్థులకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంధికీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు విశ్రా విద్యాసంస్థల డైరెక్టర్ దోర్భల హరిహరనాథ శర్మ, ప్రిన్సిపల్ దూడపాక సురేష్ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా యాలాల్ తహసీల్దార్ అంజయ్య ఉద్యోగ పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవం

- ముఖ్య అతిథిగా ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి







నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 30 : వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని యాలాల్ మండల తహసీల్దార్ అంజయ్య ఉద్యోగ పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు, ఆర్బిఓఎల్ సిఇఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ..అంకిత భావంతో ప్రజలకు సేవ చేసిన వారిని ఎన్నటికి మరచిపోరని అన్నారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని అన్నారు. ఉద్యోగరీత్యా ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ పొందిన యాలాల తహసీల్దార్ అంజయ్యని తోటి రెవిన్యూ సిబ్బంది, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కాంగ్రెస్ పార్టీ యాలాల మండల మాజీ అధ్యక్షులు భీమయ్య, కాంగ్రెస్ నాయకులు హన్మంతు, తదితర నాయకులు ఈ సందర్భంగా తన పదవిలో నిర్వహించిన విధుల పట్ల తహసీల్దార్ నిపలువురు ప్రశంషించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ పుష్పలీల, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, రెవిన్యూ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పలు శాఖల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల విజయం




బడంగ్పేట్ ఏప్రిల్ 30 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాలగూడ, బడంగ్పేట్ లలో ఉన్న లార్డ్స్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా లార్డ్స్ విద్యార్థులు తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారని చైర్మన్ సిద్దాల బీరప్ప అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ధరణి- 600ల మార్కులకు గాను 581, పూజ-577, హర్షిత-577, కృపాలిని-576, గోపిక-572, వెంకట ప్రణీత్ కుమార్-572-, లాస్య-570, తేజా నాయక్-569, -566, -569, -566, -566, -566, 2-566, -566, -564, -562, 2-561, నిహారిక-560 అనే విద్యార్థులు 560 పైగా మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు. 34 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు, 143మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లితండ్రులను పాఠశాల చైర్మెన్ సిద్ధాల బీరప్ప, వైస్ ఛైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, సతీష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా గ్రామ అభివృద్ధి నా ధ్యేయం



అందోల్, ఏప్రిల్ 30( నగర నిజం)సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగి కె మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ కార్యకర్తలను గ్రామ ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటాన గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెలో పేట్టి చూసుకుంటా తహసీల్దార్ కార్యలయం లో జంగి కె గ్రామ కల్యాణలక్ష్మి షాదీమురాక్ చెక్కులను దగ్గర ఉండి ఇప్పించిన దామోదర్ సార్ వీర అభిమాని జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ ఈయొక్క కార్యక్రమం లో గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపు విట్టల్ రెడ్డి, మైబాత్పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్,జంగి యువనాయకుడు రమేష్, నాగ్వర్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

# తాండూర్‌లో ఘనంగా బసవేశ్వరుని జయంతి ఉత్సవాలు

- **పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 30 : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ఇందిరా చౌక్‌లో బసవేశ్వరుని జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జగజ్యోతి బసవేశ్వరుడు ఏ ఒక్క మతానికో, కులానికో పరిమితుడైన వాడు కాదు. వచనాల ద్వారా సమాజానికి చైతన్యం అందించిన మహానుభావుడు," అని పేర్కొన్నారు. విశేష భక్తజన సమూహం మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో భద్రేశ్వర దేవాలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఆలయ కమిటి సభ్యులు, వీరశైవ సమాజం, వీరశైవ యువదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామంలో ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

- **హాజరైన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్,**




షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 నగర నిజం నందిగామ మండలం పరిధిలోని చేగూరు గ్రామంలో నూతనంగా వడ్డే యాదగిరి ఏర్పాటు చేసిన ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ్ రెడ్డి,మాజీ సర్పంచులు జిల్లెల వెంకటరెడ్డి, గోవింద అశోక్, మామిళ్ల సంతోష విట్టల్, జేట్ట కుమార్, బ్యాగరి సత్తయ్య, సింగల్ విండో డైరెక్టర్ జాలగూడం అనిత సాములయ్య, మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్ నాయకులు మెండెకృష్ణ,బండ మల్లేష్,సములయ్య,కొమ్ము వెంకటయ్య,భూపాల్, వడ్డే శ్రీనివాస్, శ్రీశైలం,శ్రీను,రమేష్ గౌడ్ శివ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం రాజు గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, మంకాల శ్రీశైలం, ఎం భాస్కర్ గౌడ్, ఆవుల శివశంకర్, గుండాల గుండాల సాములయ్య, చిర్ర నరసింహ, గునుగుర్తి రాజశేఖర్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, కొత్తూరు రాజు, మంగలి మహేష్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజతో ప్రారంభమైన బీరప్ప ఉత్సవాలు..

- **పూజలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి ఎమ్మే శ్రీలత సత్యనారాయణ దంపతులు**



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 నగర నిజం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో బుధవారం గణపతి పూజతో బీరప్ప ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రాజు శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప పండుగ ఉత్సవాలు గణపతి పూజతో ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎమ్మె సత్యనారాయణ దంపతులతో పాటు పలువురు కుల పెద్దలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బి పల్లి గ్రామంలో జరగబోయే బీరప్ప జాతరకు మాజీ సర్పంచ్ ఆంబటి ప్రభాకర్ సొంత నిధులు రూ.2 లక్షలతో బోరు వేయించి బోరు మోటర్ అందచేత




షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 నగర నిజం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లిలో గ్రామంలో జరగబోయే బీరప్ప జాతరకు సొంత నిధులు రూ.2 లక్షల తో బోరు వేయించి బోరు మోటర్ ను మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత కొంతకాలంగా తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు మరియు జాతరకు ఇచ్చేసే వేలాదిమంది భక్తులకు ఈ బోరు మోటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. నీరు పుష్కలంగా రావడంతో ఎస్ బి పల్లి ప్రజలు సంతోష వ్యక్తం చేసి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# టీ పార్క్ ప్రొప్రైటర్ మొగిలిగిద్ద సురేష్ గౌడ్ జన్మదిన సన్మానించిన ఎం శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహా గౌడ్, ఏం భాస్కర్ గౌడ్, రిపోర్టర్ బాల్రాజ్ గౌడ్,




షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 నగర నిజం నందిగమ మండల పరిధిలోని చేగుర్ మాజీ వార్డ్ సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, ఎం శ్రీనివాస్ గౌడ్, ఆధ్వర్యంలో వెంకమ్మగూడ గ్రామానికి చెందిన టీ పార్క్ ప్రొప్రైటర్ మొగిలిగిద్ద సురేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, ఎం రాజు గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, ఏం యాదగిరి గౌడ్, రిపోర్టర్ బంటారం బాలరాజ్ గౌడ్, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు దేవుడు కృపతో చల్లగా ఉండాలని కోరారు నూరేండ్లు చల్లగా ఉండాలని గ్రామస్

# కన్హా శాంతి వనంలో బాబూజీ మహారాజ్ 125 వ జన్మదిన వేడుకలో పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ కన్హా శాంతివనం ఆశ్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ స్థాపకుడు బాబూజీ మహారాజ్ 125 వ జన్మ దిన వేడుకల్లోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్,పాల్గొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రామ్ చంద్ర, ఆయనను బాబూజీ అని కూడా పిలుస్తారు. ఆయన 1945లో శ్రీ రామ్ చంద్ర మిషన్‌ను స్థాపించారు, తరువాత ఇది హార్ట్‌ఫుల్‌నెస్‌గా ప్రసిద్ధి చెందింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమం సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

# డైమండ్ చెస్ అకాడమీ ప్రారంభించిన మైనంపల్లి



మెదక్ బ్యూరో/నగరనిజం: సైనిక్ పురిలో డైమండ్ చెస్ అకాడమీనీ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారులైనటువంటి దివ్య శ్రీ మాశెట్టి,అంకితగౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెస్ అకాడమీ ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మంచి వాతావరణంలో చెస్ నైపుణ్యతను పెంచుకోవడానికి క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి క్రీడాకారులకు సౌకర్యాలను కల్పించడంతోపాటు నైపుణ్యాలను నేర్పిస్తూ వారి క్రీడల పట్ల అభివృద్ధికి సహకరిస్తున్న అకాడమీ వారికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఉత్తమమైన శిక్షణను వీరు అందిస్తున్నారు అనడానికి ఉదాహరణ వీరి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థి ఇటీవల నోబుల్ వరల్డ్ రికార్డును గుండా కార్తికేయ సాధించడం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు పల్లె రామచంద్ర గౌడ్,మేజర్ శివప్రసాద్, శీలం లింగారెడ్డి, నాగేశ్వరరావు,కార్పొరేటర్ లు స్వర్ణ రాజు,వై ప్రేమ్ కుమార్,వెంకటేష్ యాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, యాది,చంద్రశేఖర్,ఇందిరా ప్రియదర్శిని,బాబు,సంతోష్,రామదాస్,పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతి నిధి ఏప్రిల్ 30 నగరంలో నందిగామ మండలం కేంద్రం లో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా మండలం కేంద్రం లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు,ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బస్వ%శీ%,నందిగామ మండల వీరశైవ సమాజం అధ్యక్షుడు మోముల శేఖరాప్ప, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోటరాజ గోపాల్, మాజీ ఎంపిటిసిలు,కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు థరూర్ సతీష్ పటేల్ ,లింగం, రాములు,రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులందరికి అభినందనలు

- **మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ పార్వతీ సత్యనారాయణ**



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ మండల్ లోని అన్ని విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులకు, అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు తూప్రాన్ మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ పార్వతీ సత్యనారాయణ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మీ పట్టుదల, క్రమశిక్షణ మరియు విద్యా దృష్టి నిజంగా ప్రశంసనీయం అని అన్నారు. తూప్రాన్ మండలం మెదక్ జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన మండలంగా గుర్తింపు పొందడం చాలా గర్వకారణంగా ఉంది అని అన్నారు. విద్యార్థులు 590, 588, 586, 585, మరియు 580 మార్కులను సాధించండం సంతోషకరమని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో అత్యధిక స్కోరు 595 ఉండగా, తూప్రాన్ మండల కేంద్రంలో 590 మార్కులు రావడం వెనుక ఉపాధ్యాయుల కృషి అనితరమని అన్నారు. విద్యాపరమైన నైపుణ్యం, ఆవిష్కరణ మరియు సమగ్ర విద్యార్థి అభివృద్ధి సంస్కృతిని పెంపొందించడం ద్వారా ఈ ఉన్నత పథాన్ని కొనసాగిద్దామని ఎం.ఈఓ డా.పర్వతి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తో సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కిరాణా షాపులు, హొటల్స్ ఇతర అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు




మెదక్ బ్యూరో/నగర నిజం:తేదీ: 30-ఏప్రిల్-2025 సిద్దిపేట యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దుఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.టూ టౌన్ ఎస్ఐ రాజేశం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గన్ని సంచుల కోరత లేకుండా చూడాలి

- ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి
- మిల్లర్లు లోడింగ్, అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మెదక్ బ్యూరో/నగర నిజం : సంగారెడ్డి జిల్లా. బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ/ సెర్ఫ్, ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. గన్ని సంచుల కొరత, హమాలీల కొరత లేకుండా చూడాలని ,ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, మిల్లర్లు లోడింగ్ అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లలో ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలించి, సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించలన్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరి చూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారూ.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పఠాన్ చెర్వు నియోజకవర్గం ప్రత్యేఅధికారి, దేవుజా, ఆర్డిఓ రవీంధర్ రెడ్డి, తహసిల్దార్, బిక్షపతి,రెవెన్యూ అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

- ఉత్తమ ఫలితాల దిశగా మెదక్ జిల్లాపదవ తరగతి ఫలితాలలో మెదక్‌జిల్లాకు 12వ స్థానం
- జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 96.87 % తో ఉత్తీర్ణతసత్ఫలితాలు నిచ్చిన ప్రత్యేక తరగతుల విద్యా బోధన

ఓటమి గెలుపుకు నాంది

- ఎవరు అధైర్య పడవద్దు, చింతించవద్దు మనోధైర్యంతో ముందుకు సాగాలి
- విద్యార్థులకు కలెక్టర్ సూచనఫెయిల్ అయిన 300 మంది విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన
- జిల్లా విద్యాశాఖ తరపున విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సంబంధిత ప్రధానోపాధ్యాయులు,

ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో : నగర నిజం, : పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలైనాయి ఇందులో మెదక్ జిల్లా గత సంవత్సరం 92.97శాతం ఉత్తీర్ణత సాధించగా 18 స్థానంలో నిలవగా ఈ సంవత్సరం 96.87 శాతం ఉత్తీర్ణత సాధించి ఇతర జిల్లాలకు పోటీగా 12 స్థానంలో నిలవడం ఉత్తమ ఫలితాల దిశగా సరికొత్త వరవడి దిశగా ముందుకు. పోవడం జరిగిందన్నారు.పదో తరగతి పరీక్ష ఫలితాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అందుకే విద్యార్థులు విద్యాసంవత్సరం మ్నొదటి నుంచే సన్నద్ధం అవుతారని అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులకి మంచి విద్యను అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు . ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు మెదక్ జిల్లా విద్యాశాఖకు గర్వకారణం అని నవంబర్ ఒకటో తేదీ నుండి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నాణ్యమైన గుణాత్మక విద్య బోధించి రోజులో ఒక పూట ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన చేపట్టినట్లు వివరించారు.పదవ తరగతి సిలబస్ డిసెంబర్లో పూర్తి చేసుకోవడం జరిగిందని.జనవరి ఒకటో తేదీ నుండి రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించడం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు, సలహాలు సూచనలు పదవ తరగతి ఫలితాలు మెరుగుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు..సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలను గుర్తించి ప్రత్యేక తరగతుల ద్వారా ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులు బోధించడం జరిగిందని తెలిపారు. ఓటమి గెలుపుకు నాంది అని. 300 ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడకుండా చింతించకుండా ప్రత్యేక తరగతులకు హాజరై రాబోవు సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించవచ్చు అని మనోధైర్యాన్ని కల్పించారు. పదో తరగతి పాసైన విద్యార్థులను ఇంటర్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అత్యుత్తమ ఫలితాల దిశగా విద్యా విధానాలలో సమూల మార్పులు చేసుకుంటూ ముందుకు పోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ' ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు '



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని చెరువు కట్టమీద మహాత్మా బసవేశ్వరుని విగ్రహం వద్ద రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు బసవేశ్వరుని 892వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ... కుల,మత లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవన్న అని కొనియాడారు.12వ శతాబ్దంలో సమాజంలో అనేక మార్పులకు పునాదులు వేసిన విప్లవకారుడు బసవేశ్వరుడు అని తెలిపారు. సమాజంలోని మత ఛాందసాన్ని ఖండించి, సాంఘిక దురాచారాల మీద పోరాటం చేయడమే కాకుండా వర్ణ, కుల, లింగ, వివక్ష లేని సమాజం కోసం పోరాడిన సామాజిక దర్శకుడు బసవేశ్వరుడు అని అన్నారు. అనునభవ మంటపం వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని కులాలకు అందులో ప్రాతినిధ్యం కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలన బీజాలు వేశారని

# పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 ( నగరనిజం ) : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో యాచారం మండల పరిధిలోని కురుమిద్ద ప్రభుత్వ పాఠశాలలో 87 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నీలం శ్రీనాథ్ 600 మార్కులకు గాను 495 మార్కులు, కామేటి శాలిని 600 మార్కులకు గాను 433 మార్కులు సాధించి పాఠశాల టాఫర్లుగా నిలిచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు టాఫర్లుగా నిలవడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు టాఫర్లుగా నిలవడంపై ఎంతో సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ కూలీల పిల్లలు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఇలాంటి ఫలితాలు సాధించడంపై వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల ఉపాధ్యాయల ప్రోత్సహంతో మరెన్నో విజయాలు సాధించే విధంగా మా తోడ్పాటు ఉంటుందన్నారు. విద్యార్థులు ఇంకా ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం టాఫర్లుగా నిలిచిన విద్యార్థులను, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- అర్హులైన వారికి రేషన్, ఆసరా ఫింఛన్లు మంజూరు చేయాలి
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- టీడీపీ హయంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం
- ఆదిభట్ల మున్సిపల్ టీడీపీ అధ్యక్షులు మెట్టు దామోదర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆదిభట్ల మున్సిపల్ టీడీపీ అధ్యక్షులు మెట్టు దామోదర్ రెడ్డి దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫింఛన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని చెప్పారు. టీడీపీ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ఘనంగా బసవేశ్వరుని 892 వ జయంతి వేడుకలు

- హాజరైన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 30:::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఇందిర చౌక్ లో గల బసవేశ్వరుని 892 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులతో హాజరై బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పెద్దేమ్ముల్ మండలం కందెనెల్లి గ్రామంలో ఇటీవల విగ్రహ ఆవిష్కరణ గావించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో పాటు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓ యువకుడు అదృశ్యం.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## ఈ ఫోటోలో గల వ్యక్తి కనబడుటలేదు..



రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (నగర నిజం ): బండ్లగూడ జాగీర్ తడకపల్లిలో ఓ యువకుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. కాళీ మందిర్ సమీపంలోని తడకపల్లి ప్రాంతానికి చెందిన తడకపల్లి మహాలక్ష్మి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు: ఆమె తన కుటుంబంతో కలిసి నివసిస్తోంది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కొడుకు పవన్ కుమార్ (35) ఫోటోగ్రాఫర్ గా పని చేస్తుంటాడు. ఆర్డర్ ఆధారంగా వివిధ కార్యక్రమాలకు వెళ్లి వస్తూ ఉంటాడని తెలిపారు. ఏప్రిల్ 8న రోజువారీలా మహాలక్ష్మి తన పనికి వెళ్లగా, అప్పటి వరకూ పవన్ కుమార్ ఇంట్లోనే ఉన్నాడని చెప్పారు. అదే రోజు కుమార్తె మమత ఆసుపత్రికి వెళ్లింది. సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో మమత తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం వేసి ఉందని, ఆ తర్వాత రాత్రి వరకు కూడా పవన్ కుమార్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఏప్రిల్ 19న రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని మహాలక్ష్మి తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సమాచారం. పవన్ కుమార్ ఆచూకీ గల సమాచారం ఉన్నవారు రాజేంద్రనగర్ పోలీసులకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ ఫోటోలో గల వ్యక్తి కనిపించడం లేదు ఎవరికైనా కనిపించినచో ఈ ఫోన్ నెంబర్ కు తెలుపగలరు . సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ o919505830735.

NN
NEWS
నగరనిజం

నగరనిజం


1 గురువారం,మే,2025

# శివాలయం దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న బీజేపీ నాయకుడు మొరిశెట్టి సంతోష్ కుమార్



మనసురాబాద్ / నగరనిజం: మనసురాబాద్ డివిజన్‌లోని జడ్జెస్‌కాలనీ ఫేస్–1లో ఉన్న శివాలయం దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. కమిటీ ఆహ్వానాన్ని స్వీకరించిన బీజేపీ నాయకుడు మొరిశెట్టి సంతోష్ కుమార్ శివాలయాన్ని సందర్శించారు. అనంతరం జడ్జెస్ కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ వాసులకు శివయ్య ఆశీస్సులతో అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరినట్లు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో నవ్యజ్యోతి హైస్కూల్ ప్రభంజనం















హయత్‌నగర్ / నగరనిజం: పదవ తరగతి ఫలితాల్లో హయత్‌నగర్ లోని నవ్య జ్యోతి హైస్కూల్ విద్యార్థులు ప్రభనజనం సృష్టించారు. 100శాతం ఉత్తిర్ణత సాధించడం పట్ల స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.యం.రోహిణి 588 మార్కులతో స్కూల్ టాపర్ గా , సిహెచ్.హసిని 579 మార్కులతో రెండవ స్థానంలో, యం.భానుశ్రీ 575 మార్కులతో మూడవ స్థానంలో,యం తులసి 551 విద్యార్థులు ప్రతిభచూపారు. 10 మంది విద్యార్థులు 550 మార్కులు పైగా మార్కులు సాధించారు.ఇంత అద్భుతమైన ఫలితాలు సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి అని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.విద్యార్థులంతా పట్టుదలతో చదువుకొని వారిని ఉన్నతమైన స్థానాలలో నిలపడమే తమ స్కూల్ యొక్క లక్ష్యమని పాఠశాల చైర్మన్ తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తూ నైపుణ్యం గల ఉపాధ్యాయులచే విద్యను బోధించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.విద్యార్థులకు చదువుతోపాటు, నైతిక విలువలు, క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వడం తమ స్కూల్ యొక్క ప్రత్యేకత అని అన్నారు.

# హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్‌కి పదోతరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత



ఎం.డి.రేహాన్ దూల్
567/600



పి.కిరణ్ తేజ
542 /600



ఎం. వినోద్ కుమార్
531 /600

హయత్‌నగర్ / నగరనిజం: తెలంగాణ ఎస్ఎస్‌సి బోర్డు–2025 విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్ విశేష ప్రతిభను ప్రదర్శించింది. ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తూ తన విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది. మొత్తం విద్యార్థుల్లో ఎం.డి.రేహాన్ దూల్ 567 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచాడు. పి.కిరణ్ తేజ 542 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉండగా, ఎం. వినోద్ కుమార్ 531 మార్కులతో మూడవస్థానాన్ని అందుకున్నాడు. మిగిలిన విద్యార్థులందరూ 500కు పైగా మార్కులు సాధించి గౌరవాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంలో పాఠశాల చైర్మన్ సురేందర్ రెడ్డి,అడ్మిన్ ప్రిన్సిపాల్ బి.గీత, వైస్ ప్రిన్సిపాల్ పృథ్వీ రెడ్డి మాట్లాడారు. వారు మాట్లాడుతూ...హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్ గత 30 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యబోధనతో పాటు నైతిక విలువలు, క్రీడా అభివృద్ధి, సామాజిక బాధ్యత వంటి అంశాలపైనా సమగ్ర దృష్టి పెట్టడమే తమ పాఠశాల ప్రత్యేకత అని చెప్పారు. ఈ సంవత్సరం వచ్చిన అద్భుత ఫలితాలు తమ టీచింగ్ సిబ్బంది, కష్టపడి చదువుకున్న విద్యార్థులు, వారికి సహకరించిన తల్లిదండ్రుల సహకార ఫలితమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించే దిశగా పాఠశాల విధానం కొనసాగుతుందన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రగతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రభంజనం







హయత్‌నగర్ / నగరనిజం: హయత్ నగర్ డివిజన్‌లోని వీరభద్ర నగర్ కాలనీలో ఉన్న ప్రగతి విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు 2025 ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ పాఠశాల విద్యార్థుల్లో ఎలే. కార్తీక 548 మార్కులు, పి. సిరి చందన 544, ఎం. మల్లేశ్వరి 534, పి. అలేఖ్య 533, జే. కిరణ్ 528 మార్కులు సాధించి ప్రతిభను చాటారు. మిగతా విద్యార్థులందరూ 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల గౌరవాన్ని నిలబెట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు మాట్లాడుతూ, "విద్యార్థులు కష్టపడి సాధించిన ఫలితాలివి. వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం తోడైంది. భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి సాధించాలనే ఆకాంక్ష ఉన్నది" అని తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో శ్రీరామానుజన్ హైస్కూల్ ప్రభంజనం



సిహెచ్.తన్వి
584/600



కే.తేజస్విని
580/600



బి.వాగ్దేవి
572/600



సిహెచ్.మనీషా
569/600



ఎ.రుత్విక
565/600



కే.మైత్రి రెడ్డి
564/600

హయత్‌నగర్ / నగరనిజం:తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు 2025 ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో హయత్ నగర్ డివిజన్‌లోని వినాయక నగర్ ప్రాంతానికి చెందిన శ్రీరామానుజన్ హైస్కూల్ అద్భుత విజయం సాధించింది. ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాక, అత్యుత్తమ ఫలితాలతో ప్రతిభను చాటారు.ఈ పాఠశాల విద్యార్థుల్లో తన్వి 584మార్కులతో ఉత్తమంగా రాణించగా, తేజస్విని 580, వాగ్దేవి 572, మనీషా 569, రుత్విక 565, మైత్రి రెడ్డి 564 మార్కులతో మెరుగైన ప్రదర్శన చూపించారు. మిగతా విద్యార్థులందరూ ఫస్ట్ డివిజన్ లోనే కాకుండా, గ్రేడ్ 'ఏ ప్లస్' సాధించడమే కాకుండా 500 పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ పూర్ణచంద్రారావు, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి పద్మావతి మాట్లాడుతూ ...ఈ విజయాన్ని విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ఫలితంగా అభివర్ణించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని స్పష్టంగా ఏర్పరచుకొని సాధన చేస్తే, ఎలాంటి విజయమైనా సాధ్యమేనని వారు పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో ఘనంగా విజయోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇలాంటి విజయాలు పాఠశాల ఖ్యాతిని పెంపొందించడమే కాక, ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిస్తుంది.







Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE